లిఫ్ట్ చైర్మన్ల ఫోరం అధ్యక్షుడిగా భోజ రెడ్డి

డొంకేశ్వర్ మే 17 (ప్రభ న్యూస్)

నందిపేట ఉమ్మడి మండలం లిఫ్ట్ చైర్మన్ ల ఫోరం అధ్యక్షునిగా మోర్తాడ్ భోజ రెడ్డి ఎన్నికయ్యారు ఉమ్మడి మండలంలోని లిఫ్ట్ చైర్మన్ అంతా సమావేశమై ఉమ్మడి మండల ఫోరం అధ్యక్షునిగా మోర్తాడ్ భోజ రెడ్డి ఉపాధ్యక్షునిగా సుంకరి రాజు కార్యదర్శిగా ఓంకార్ ను ఎన్నుకున్నా రు ఈ సందర్భంగా అధ్యక్షుడు భోజ రెడ్డి మాట్లాడుతూ తనను ఉమ్మడి మండల లిఫ్ట్ చైర్మన్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మండలంలోని చైర్మన్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు అలాగే లిఫ్ట్ చైర్మన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో లిఫ్ట్ చైర్మన్లు రమేష్ రెడ్డి చిన్నయ్య గంగారెడ్డి నర్సారెడ్డి రాజేశ్వర్ చిన్నారెడ్డి పాల్గొన్నారు

రెండవ రోజు కొనసాగుతున్న అఖండ శివనామ సప్తహ

బోధన్ రూరల్,
మే 17 (ప్రభ న్యూస్)

బోధన్ మండలంలోని బండారు పల్లి గ్రామంలో శుక్రవారం నాటికి అఖండ శివనామ సప్తహ రెండవ రోజుకు చేరింది. ఈ సప్తహలో భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు పంటల ప్రణాళిక ప్రకటించండి

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నిజామాబాద్ మే 17 (ప్రభ న్యూస్)

రబి సీజన్ పూర్తయి మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభ మవుతున్నందున ప్రభుత్వం వానాకాలం పంటల ప్రణాళి కను వెంటనే ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమ య్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని గల సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం (ఎన్.ఆర్) భవన్ లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేల్పూర్ భూమ య్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజ న్లో రైతులకు సరిపడా అన్ని రకాల విత్తనాలు ఎరువులు పచ్చి రొట్ట జిలుగా తదితరులు ఎస్సీ ఎస్టీ రైతులకు, చిన్న , సన్నకారు రైతులకు ఉచితంగా ఇతర రైతులకు 50 శాతం సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేశారు ఎరువులపై పెరిగిన రేట్లను ప్రభుత్వమే భరించాలని అన్నారు. గతంలో విత్తనాలపై సబ్సిడీని ప్రభుత్వం ఎత్తివేసినందున ఆ సబ్సిడీని సైతం ప్రభుత్వమే భరించాలని భూమయ్య కోరారు.

పంటలకు బీమా పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలి..

అకాల వర్షాలకు వడగండ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి. ఇప్పటికే రైతులు అమ్ము కున్న ధాన్యానికి డబ్బులు అందించడంలో జాప్యం జరగ కుండా వారి ఖాతాలో డబ్బులు వెయ్యాలి. అన్ని రకాల వడ్లకు ఇతర పంటలకు 500 రూపా యలు బోనస్ చెల్లించాలని భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వము రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టడం లేదని ఆత్మా నిధుల తో పంటలను పరిశీలించడానికి రైతులను టూర్లకు తీసుకు వెళ్లాలన్నారు. రైతులను ఎక్కడికక్కడ వ్యవసాయ రంగ నిపుణులతో రైతు సదస్సుల ను, క్లాసులను నిర్వహించి వారిని చైతన్యపరిచే కార్యక్ర మాలు చేపట్టాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా అన్ని రకాల పంటలకు సీజన్ కు ముందు మద్దతు ధరలు డాక్టర్. స్వామి నాథన్ సూచించిన విధంగా పంటలు పెట్టుబడిలో 50 శాతం కలిసి ధరలు ప్రకటించా లని కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు తడకల కృష్ణ గౌడ్ , జిల్లా సహాయ కార్యద ర్శులు అగ్గు చిన్నయ్య, బి .దేవా స్వామి , నాయకులు, డి.బస్సీ గుండ్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి పల్లకి సేవా

పల్లకి సేవా చేస్తున్న దృశ్యం

బోధన్ రూరల్,
మే 17 (ప్రభ న్యూస్)

బోధన్ మండలంలోని ఏరాజ్ పల్లి గ్రామంలో గల సింహ వాహిని దేవాలయంలో శుక్రవారం అమ్మ వారి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకి సేవలో అమ్మవారిని ఊరేగించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండాపూర్ గ్రామాన్ని మండలంగా చేయాలని కార్యచరణ

రాజంపేట
మే 17 ప్రభ న్యూస్

రాజంపేట మండలం జడ్పిటిసి కొండ హనుమండ్లు కొండాపూర్ గ్రామాన్ని మండలం చేసుకోవడం కోసం అన్ని విధాల కృషి చేస్తామ న్నారు. సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. మన మండలంలో ప్రధాన సమస్యలుగా వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్యశాల.జూనియర్ కాలేజ్, గిరిజన విద్యార్థి హాస్టల్, కొచ్చెరువు డ్యాం (0.5 టిఎంసి) ఉన్నాయి కావున కొండాపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యేలతో వారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో కొండాపూర్ గ్రామాన్ని మండలం గా చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన తెలిపారు..

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టంగా పిలవబడును) క్రింద ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకు ముందు ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది) (ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్) కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నెం. 98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గురుగావ్-122015 (హర్యానా) మరియు శాఖ కార్యాలయం: "13-37, 1వ అంతస్తు, విసిరియా వారి వీధి, రెవిన్యూ వార్డు నెం.-3, బొబ్బిలి, విజయనగరం-535573" నకు తనఖా ఉంచిన స్థిరాస్తి అమ్మకం. ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి ("ఎఓ") ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ నకు బాకీ ఉన్న మొత్తాల రాబట్టుకొనుట కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే, ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఎలాంటి రుణబాధ్యత లేకుండా" పద్ధతిన దానిని విక్రయించు హక్కుతో దిగువ రుణఖాతాలు/ప్రాస్పెక్ట్ నెంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసును అనుసరించి దిగువ ఆస్తి /లు స్వాధీనం చేసుకొన్నందున వెబ్‌సైట్: www.iiflonehome.com లో ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం నిర్వహించబడును.

రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/గ్యారంటారు(లు)	డిమాండ్ నోటీస్ తేది & మొత్తం	స్థిరాస్తి / హామీగల ఆస్తి యొక్క వివరణ	భౌతిక స్వాధీనత తేది	రిజర్వు ధర
1. శ్రీ పాపారావు చల్లా, 2. శ్రీమతి చల్లా ధనలక్ష్మి, 3. ప్లంబర్ (ప్రాస్పెక్ట్ నెం. ఐఎల్ 10367235)	10-జులై-2023 రూ.5,63,945/- (ఐదు లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) బిడ్ పెంపు మొత్తం రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు మాత్రమే)	దిగువ ఆస్తి యావత్తూ: డోర్ నెం. 1-24/24, భూమి ఏరియా విస్తీర్ణం 1295 చ.అ.లు, కార్పెట్ ఏరియా విస్తీర్ణం 478 చ.అ.లు, నిర్మిత ఏరియా విస్తీర్ణం 598 చ.అ.లు, ఎన్‌టిఆర్ కాలనీ, సబ్ స్టేషన్ దగ్గర, నందిపేట, కొల్పూర్ గ్రామం, జిల్లా నిజామాబాద్, తెలంగాణ, ఇండియా-503212. (ఏరియా విస్తీర్ణం 703 చ.అ.లు)	20-ఏప్రిల్-2024 03-మే-2024 తేది నాటికి చెల్లించ వలసిన మొత్తం బకాయి రూ. 6,82,713/- (ఆరు లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల పదమూడు రూపాయలు మాత్రమే)	రూ. 4,60,000/- (నాలుగు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) బయానా సొమ్ము ధరావతు (ఇఎండి) రూ. 46,000/- (నలభై ఆరు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి తనిఖీ తేది	ఇఎండి చివరి తేది:	ఇ-వేలం తేది/సమయం
21-జూన్- 2024 11.00 గం.లు-14.00 గం.లు	24-జూన్- 2024న సా.05.00 గం.ల వరకు	26-జూన్- 2024న 11.00గం.లు - 13.00గం.లు

చెల్లింపు పద్ధతి: ఆన్‌లైన్ విధానంలో మాత్రమే ఇఎండి చెల్లింపులు చేయబడాలి. చెల్లింపులు చేయుటకు మీరు https://www.iiflonehome.com దర్శించండి మరియు ఆస్తి/హామీగల ఆస్తి కొరకు మాత్రమే అందుబాటులోగల లింక్ ద్వారా చెల్లించాలి. గమనిక: ఒక్కొక్క ఆస్తి / హామీగల ఆస్తి కొరకు చెల్లింపు లింక్ వేరు వేరుగా ఉన్నది. బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేయుటకు ఆసక్తి కలిగిన మీరు ఆస్తి/ హామీగల ఆస్తి యొక్క ఉపయోగిస్తున్న లింక్ ను మీరు నిర్ధారించుకోవాలి. సఫలీకృత బిడ్ యొక్క మిగిలిన చెల్లింపు కొరకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించాలి. ఖాతా వివరాలు దిగువ ఇవ్వబడినవి: ఏ) ఖాతా పేరు: ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, సి) ఖాతా నెం: 9902879xxxxx ఫాలోడ్ బై ప్రాస్పెక్ట్ నెం., డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఎస్‌సిబిఎల్0036001, ఇ) బ్యాంకు చిరునామా స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, 90 ఎంజి రోడ్డు, ఫోర్ట్ ముంబాయి-400001.

నియమనిబంధనలు:

1. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరు ముందుగా సర్వీస్ ప్రొవైడర్ https://www.iiflonehome.com వారితో వారి వివరాలు నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఖాతా, లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సృష్టించుకోవాలి. ఆసక్తిగల బిడ్డరు ఇఎండి కొరకు చెల్లింపు వివరాలు, పైన పేర్కొన్న శాఖ కార్యాలయం వద్ద కెవైసి మరియు పాన్ కార్డ్ యొక్క ప్రతితోపాటు వారి "టెండరు ఫారం" సమర్పించాలి / పంపవలెను.
2. బిడ్డరు "బిడ్ పెంపు మొత్తం" కాలం క్రింద పేర్కొన్న మొత్తాన్ని గుణిజాలలో వారి ఆఫరును పెంచవలెను. వేలం ముగియు సమయానికి చివరి 5 నిమిషాలలో బిడ్ వేయబడిన ముగింపు సమయం 5 నిమిషాల కొరకు ఆటోమేటిక్‌గా పొడిగించబడును.
3. సఫలీకృత బిడ్డరు ఏఓ వారిచే బిడ్ ధర అంగీకరించిన 24 గంటలలోపు బిడ్ మొత్తం (ఇఎండి సర్దుబాటు తరువాత) 25% చెల్లించాలి. బిడ్ మొత్తం యొక్క మిగిలిన 75 శాతాన్ని హామీగల రుణదాతచే అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోపు జమ చేయాలి. అన్ని చెల్లింపులు మరియు జమ చేయుట నిర్దేశించిన విధానంలో మాత్రమే చేయవలెను.
4. కొనుగోలుదారు సెస్, వర్తించే స్టాంప్ డ్యూటీ, ఫీజులు మరియు ఆస్తికి సంబంధించి అన్ని పన్నులు మరియు చెల్లించవలసిన వాటి అన్నింటితో సహా మున్సిపల్ పన్ను, విద్యుత్ ఛార్జీలు, భూమి మరియు అన్ని ఇతర అనుసంగిక ఖర్చులు, ఛార్జీలు వంటి ఏదేని ఇతర చట్టబద్ధ బకాయిలు లేదా ఇతర బకాయిలు చెల్లించాలి.
5. బిడ్డరు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనుట కొరకు వారి బిడ్లు సమర్పించుటకు ముందు వేలం అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనలు మరియు వేలం దరఖాస్తు ఫారం కొరకు వెబ్‌సైట్ https://www.iiflonehome.com మరియు https://www.iifl.com/home-loans/properties-for-auction ద్వారా పరిశీలించవలసినదిగా కోరడమైనది.
6. వివరాలు, సహాయక ప్రక్రియ మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఇ-మెయిల్ ఐడి: care@iiflonehome.com, లో దయచేసి సంప్రదించగలరు, సపోర్ట్ హెల్ప్ లైన్ నెం.లు: @ 1800 2672 499.
7. ఆస్తి వివరాలు సంబంధించి ఏదేని విచారణలు, ఆస్తి తనిఖీ మరియు ఆన్‌లైన్ బిడ్ మొదలగువాటి కొరకు ఐఐఎఫ్ఎల్-హెచ్ఎఫ్ఎల్ టోల్ ఫ్రీ నెం. 1800 2672 499లో 9.30గం.ల నుండి 18.00గం.ల మధ్య సోమవారం నుండి శుక్రవారం వరకు కాల్ చేయగలరు లేదా ఇ-మెయిల్ : care@iiflonehome.com నకు వ్రాయగలరు.
8. 7 రోజుల లోపు భౌతికంగా స్వాధీనం చేసుకునే సమయంలో హామీగల ఆస్తులలో ఉన్న గృహోపకరణాలను సేకరించుకోవలసిందిగా పై సదరు రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది, లేని యెడల ఆస్తి యొక్క ఏదేని నష్టమునకు ఐఐఎఫ్ఎల్ - హెచ్ఎఫ్ఎల్ ఎట్టి పరిస్థితులలోనూ ఎలాంటి బాధ్యత వహించదు.
9. తదుపరి రుణగ్రహీత/లు కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పై సదరు గృహోపకరణాలను సేకరించుకోవడంలో వారు విఫలమైతే చట్ట ప్రకారం వాటిని విక్రయించడం జరుగుతుంది.
10. పైన నిర్దేశించిన సమయంలోపు సఫలీకృత బిడ్డరు / వేలం కొనుగోలుదారు ఏ స్థాయిలోనైనా చెల్లింపు చేయుటలో విఫలమైన యెడల అమ్మకం రద్దు చేయబడును మరియు అప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎండితో సహా) స్వాధీనపరుచుకోబడును మరియు ఆస్తి మరొకసారి అమ్మకానికి ఉంచబడును.
11. దీనికి సంబంధించి ఏ కారణం చూపకుండానే టెండరు/వేలం వాయిదా వేయుట/రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్చు హక్కు, ఏఓ కలిగి ఉంటారు. టెండరు/వేలం విషయంలో ఏదేని వివాదం ఉన్న ఎడల ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ యొక్క ఏఓ వారిదే తుది నిర్ణయం.

SARFAESI ACT 2002 యొక్క రూల్ 8(6) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన
రుణగ్రహీత టెండరు / వేలం తేదీకి లోపు ఈ తేదీ వరకు వడ్డీ మరియు అనుసంగిక వ్యయాలతోపాటు పైన పేర్కొన్న విధముగా మొత్తాన్ని తిరిగి చెల్లించుటకు ఇందుమూలముగా తెలియజేయుచున్నారు. విఫలమైన ఎడల ఆస్తి వేలం / అమ్మకం నిర్వహించబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకోబడును.

ప్రదేశం: నిజామాబాద్, తేది: 18-మే-2024 — సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.05.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510164	బొల్లి రజిత	తండ్రి బొల్లి గుండయ్య	1 235 ఎ గడ్డరాగడి, క్యాతన్‌పల్లి, మందమర్రి, ఆదిలాబాద్, ఆంధ్రప్రదేశ్ 1 235 ఎ గడ్డరాగడి, క్యాతన్‌పల్లి, మందమర్రి-504301	10/01/2024	206637.705
జూబ్లీహిల్స్	103942510197	దండు ఎ రెడ్డి		2 20 1 మద్దలచేరు, మద్దలచేరు, మద్దలచెరువు నిజామాబాద్, తెలంగాణ-503187	13/01/2024	168153.074
జూబ్లీహిల్స్	103942510198	నారది యన్ రెడ్డి		ఇంటి నెం. 2 15 బోదన్ మండలం, రాంపూర్, నిజామాబాద్, తెలంగాణ-503185	13/01/2024	79307.38

వేలం తేది : 29.05.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్